# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

శుక్రవారం 17 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 17, 2023

PEDDAPALLI

పేజీలు : 12
PAGES


## కరీంనగర్ గడ్డకు

# నేడు గులాబీబాస్





కరీంనగర్ జిల్లాకేంద్రంలోని ఎస్సారార్ కళాశాల మైదానంలో సిద్ధమైన ప్రజా ఆశీర్వాద సభా వేదిక

- కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో ప్రజా ఆశీర్వాద సభలు
- నగరం, పత్తికుంటపల్లి, జమ్మికుంటలో సిద్ధమైన సభా వేదికలు
- ఆయాచోట్ల పూర్తయిన ఏర్పాట్లు
- సమరోత్సాహంలో బీఆర్ఎస్ శ్రేణులు
- భారీ జన సమీకరణకు సన్నాహాలు

2లో..

బీఆర్ఎస్ అధినేత, ప్రగతిప్రదాత, ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు కరీంనగర్ గడ్డకు రాబోతున్నారు. శుక్రవారం కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభలకు హాజరై, దిశానిర్దేశం చేయనున్నారు. గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం నింపడంతోపాటు ఎన్నికలపై ప్రజలను చైతన్యం చేయనున్నారు. గత పాలనలో పడ్డ బాధలు, స్వరాష్ట్రంలో సాధించిన విజయాలను కండ్లముందుంచనున్నారు. అలాగే ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా.. అక్కరకురాని పార్టీలకు ఓటు వేసినా జరిగే నష్టాన్ని వివరించనున్నారు. నగరం, పత్తికుంటపల్లి, జమ్మికుంటలో సభా వేదికలు సిద్ధం కాగా, ఆయాచోట్ల అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థులు సభలను విజయవంతం చేసే పనిలో తలమునకలయ్యారు.

- కరీంనగర్, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ)

### నేటి ప్రజా ఆశీర్వాద సభలు

**నియోజకవర్గం :** కరీంనగర్
వేదిక : ఎస్సారార్ కళాశాల మైదానం

**నియోజకవర్గం :** చొప్పదండి
వేదిక : గంగాధర మండలం మధురానగర్ శివారులోని పత్తికుంటపల్లి

**నియోజకవర్గం :** హుజూరాబాద్
వేదిక : జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానం

## కాంగ్రెస్ పాలనలో కరెంట్ కష్టాలు



- నాడు లోవోల్టేజీతో కాలిన మోటర్లు
- బీఆర్ఎస్ హయాంలోనే 24 గంటల విద్యుత్
- ఐడీసీ మాజీ చైర్మన్, మంథని బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఈద శంకర్‌రెడ్డి

12లో..

## చెయ్యికి ఓటేస్తే మూడు గంటలే దిక్కు

- 24 గంటల విద్యుత్ ఇచ్చే బీఆర్ఎస్‌ను ఆదరించాలి
- అబద్ధాలు చెబుతున్న కాంగ్రెస్ నేతలను తరిమికొట్టాలి
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- కాల్వశ్రీరాంపూర్ మండలంలో విస్తృత ప్రచారం

9లో..



కాల్వశ్రీరాంపూర్: పందిల్లలో యాదవులు బహూకరించిన గొర్రె పిల్లతో పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ రామగుండం అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్

# ప్రజలే నా బలం బలగం

నమస్తే ఇంటర్వ్యూ INTERVIEW

..11లో

- నిరంతరం అందుబాటులో ఉన్నా. వాళ్ల కష్టాల్లో పాలుపంచుకున్నా
- మెడికల్ కాలేజీ తెచ్చి రుణం తీర్చుకున్నా
- పెద్దమొత్తంలో నిధులు తెచ్చి రామగుండాన్ని తీర్చిదిద్దా
- ఇది ఉద్యమకారుడికి.. ఉద్యమ ద్రోహికి మధ్య యుద్ధం
- స్థానికుడా..? హైదరాబాద్‌లో ఉండేవ్యక్తా..? ప్రజలు ఆలోచించండి
- కండ్లముందున్న అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి
- 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక ఇంటర్వ్యూలో రామగుండం అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్

'నేను మీ బిడ్డను. మీరే నా బలం.. నా బలగం. మీ ఆశీర్వాదంతో ఐదేండ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో విరివిగా నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన. రామగుండంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయించి ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కలను సాకారం చేసిన. ఐటీ, ఇండస్ట్రియల్ పార్కులు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టుల సముదాయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయించిన. అరవై ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న పెద్దంపేట, రాయదండి రైతులకు ఖురూజ్ కమ్మి భూములకు పట్టాలు ఇప్పించిన. నిరంతరం అందుబాటులో ఉండి ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న. ఇప్పుడు ఇక్కడ ఉద్యమకారుడికి, ఉద్యమద్రోహికి మధ్య యుద్ధం జరుగుతున్నది. ప్రజలు ఆలోచించాలి. మీ మధ్య ఉండే నేను కావాలా..? హైదరాబాద్‌లో ఉండే వారు కావాలా..? మీరే నిర్ణయం తీసుకోవాలి' అని రామగుండం అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన 'నమస్తేతెలంగాణ'కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ప్రచార తీరుతెన్నులు.. ప్రజల నుంచి వస్తున్న స్పందనను వివరించారు. ప్రతిపక్షాల వైఖరిని ఎండగడుతూనే, గెలిపిస్తే చేయబోయే పనులను కండ్లముందుంచారు.

- పెద్దపల్లి, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ)

## కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేయండి

రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ .. 12లో



పాలకుర్తి : జీడీనగర్‌లో పుట్టమధూకర్‌కు ఘనస్వాగతం పలుకుతున్న మహిళలు

### కేసీఆర్ అంటే నమ్మకం..

## కాంగ్రెస్ అంటే మోసం

..12లో

- బీఆర్ఎస్ పాలనలోనే అన్నివర్గాలకు న్యాయం
- అభివృద్ధిని చూసి కారుకు ఓటేయండి
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- కమాన్‌పూర్, పాలకుర్తి మండలాల్లో ముమ్మర ప్రచారం



## శ్రీధర్‌బాబు ఫొటోతో గోడ గడియారాలు

- హైదరాబాద్ నుంచి కాటారానికి డీసీఎం వ్యాన్‌లో తరలింపు
- మంథనిలో పట్టుకున్న ఎఫ్ఎస్‌టీ టీం
- ₹లక్షా 96వేల విలువైన 5,368 గోడ గడియారాలు ఉన్నట్లు గుర్తింపు
- కేసు నమోదు

.. 2లో